# బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు..

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపునకు కృషి చేస్తాం
- జడ్చర్ల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానం



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, అక్టోబర్ 8 : సీఎం కేసీఆర్ పాలనలో ఆర్య వైశ్యులకు సముచిత గౌరవం దక్కిందని.. బీఆర్ఎస్ ప్రభుత్వానికి తమ పూర్తి సహకారం ఉంటుందని జడ్చర్ల ఆర్యవైశ్య సంఘం ప్రకటించింది. శనివారం రాత్రి జడ్చర్లలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానాన్ని కల్పిస్తూ సంక్షేమ పథకాలను అందిస్తున్నదన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వ హయం లోనే ఆర్యవైశ్యులకు సముచిత గౌరవం దక్కిందని బీఆర్ఎస్ పార్టీకి తమ పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హయంలో జడ్చర్ల బ్రహ్మాండంగా అభివృద్ధి చెందిందని, అలాగే తమకు సముచిత గౌరవం కల్పించారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తూ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మనోహర్, లక్ష్మయ్య, రవీందర్, రామ్మోహన్, రామకృష్ణ, పాండయ్య, కొత్రామధు, చంద్రయ్య, బాలరాజు, చందు, ప్రవీణ్, వినోద్, ప్రవీణ్, శ్రావణీ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులకు సామగ్రిని అందజేస్తున్న అరుణ్‌రాథోడ్

బాలానగర్, అక్టోబర్ 8 : యువత క్రీడల్లో ముందుండాలని బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి అరుణ్‌రాథోడ్ అన్నారు. మండలంలోని నేలబండతండా, బిల్డింగ్ తండా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆదివారం ప్రభుత్వం అందజేసిన క్రీడా సామగ్రిని యువతకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలపై యువత ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, ఉపసర్పంచ్ రాజ్‌కుమార్, యువకులు రాజు నాయక్, గోపాల్‌నాయక్, రాజేందర్‌నాయక్, రవినాయక్, హన్మంతు, భరత్‌నాయక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

## సర్పంచ్ లలితకు ప్రశంసాపత్రం అందజేత




సర్పంచ్ లలితకు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న రాధాకృష్ణ

బాలానగర్, అక్టోబర్ 8 : బహుజన సాహిత్య అకాడమీ ద్వారా సేవా రత్న ప్రశంసాపత్రాన్ని అందుకున్నట్లు మండలంలోని ఉటుకుంటతండా సర్పంచ్ లలిత తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో బహుజన సాహిత్యం అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణచే ప్రశంసా పత్రాన్ని అందుకున్న ట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా ఈనెల 15వ తేదీ ఢిల్లీలో ఉత్తమ అ వార్డును అందుకొనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మంజూనాయక్, తండావాసులు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు

బాలానగర్, అక్టోబర్ 8 : మండలంలోని పెద్దరేవల్లిలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు బీఆర్ఎస్ నాయకుడు శశికాంత్‌రెడ్డి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలో సీసీరోడ్లు, బీటీరోడ్డును ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే బతుకమ్మ చీరలు, క్రీడా సామగ్రిని, అర్హులైన వారికి గృహలక్ష్మి ప్రొసీడింగ్‌ను అందజేయనున్నట్లు తెలిపారు. మండలంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



దేవరకద్ర: బల్సుపల్లిలో చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్

దేవరకద్ర, అక్టోబర్ 8 : ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ సరోజ అన్నారు. ఆదివారం మండలంలోని బల్సుపల్లిలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయన్నారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సహకారంతో గ్రామం సంక్షేమంవైపు పరుగులు పెడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకుడు శంకర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

## బస్టాండ్ నిర్మాణానికి నిధులు మంజూరు

కోయిలకొండ, అక్టోబర్ 8 : మండల కేంద్రంలో శ్రీరామకొండ సమీపంలో నిర్మిస్తున్న ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అదనంగా మరో రూ.25లక్షలు మంజూరు చేశారని బీఆర్ఎస్‌మండలాధ్యక్షుడు కృష్ణయ్య తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ గతంలో రూ.50లక్షలు మంజూరు కాగా పనుల నాణ్యతగా నిర్మించాలని ఎమ్మెల్యే అదనంగా రూ.25లక్షలు మంజూరు చేశారని వెల్లడించారు. దీంతోపాటు మండలంలోని అంకిళ్ల, హనుమాన్‌గడ్డతండా, మైసమ్మ గ్రామాల వద్ద బస్‌షెల్టర్ నిర్మాణాలకు రూ.6లక్షల చొప్పున ఎమ్మెల్యే నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం

- మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి
- సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి

జడ్చర్లటౌన్, అక్టోబర్ 8 : మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు విస్తృతంగా జరుగుతున్నాయని జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో జౌఖినగర్ కాలనీ నుంచి రామ్‌లాల్ పెట్రోల్ బంక్ వరకు టీయూఎఫ్ఐడీసీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం ఆమె భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి మాట్లాడుతూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో జడ్చర్ల మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి జరుగుతున్నదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమూద్‌షేక్, ఏఈ ప్రవీణ్‌రెడ్డి, కౌన్సిలర్ లత, బీఆర్ఎస్ నాయకులు రవీందర్, రామ్మోహన్, అల్మాస్, ఖాలేబ్, గోపాల్‌నాయక్, వజీర్, జెట్టి వెంకటేశ్, వేమారెడ్డి, వెంకట్రామిరెడ్డి, వెంకట్‌నాయక్, వసీం, రాజు, పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఉమ్మడి జిల్లా రగ్బీ జట్ల ఎంపికలు



రగ్బీ ఎంపికలకు హాజరైన క్రీడాకారులు

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 8 : జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా అండర్–17, 19 రగ్బీ బాల, బాలికల జట్ల ఎంపికలను ఆదివారం స్థానిక స్టేడియం మైదానంలో నిర్వహించారు. ఎంపికలను ఎస్‌జీఎఫ్ అండర్–14, 19 సెక్రటరీలు రమేశ్‌బాబు, పాపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి రగ్బీ టోర్నీలో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటాలని ఆకాక్షించారు. క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని, క్రీడల్లో రాణించాలన్నారు. ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి రగ్బీ టోర్నీలో జిల్లా జట్లు పాల్గొనున్నాయి. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు జగన్‌మోహన్‌గౌడ్, నిరంజన్‌రావు, ఉమాపతిరెడ్డి, సత్యనారాయణ, నర్సింహారెడ్డి, మొగులాల్, గులాం, శ్రీనివాసులు పాల్గొన్నారు.



అపూర్వ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## అ'పూర్వ' సమ్మేళనం

గండీడ్, అక్టోబర్ 8 : మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్‌లో 1985–86 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చనిపోయిన గురువులకు నివాళులర్పించారు. గురువులను సన్మానించారు. అనంతరం ఆరోజుల్లో జరిగిన ఘటనలు గుర్తు తెచ్చుకుని ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## రజక సంఘం మండల కమిటీ ఎన్నిక



రజక సంఘం నూతన కమిటీ సభ్యులు

బాలానగర్, అక్టోబర్ 8 : మండల కేంద్రంలోని భవానీ మాతా ఆలయ ఆవరణలో రజక సంఘం మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంఘం అధ్యక్షుడిగా శంకర్, ఉపాధ్యక్షుడిగా చెన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్, కోశాధికారిగా నవీన్, కార్యదర్శిగా జైపాల్, నర్సింహులుతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అలాగే నూతన కమిటీ సభ్యులను ఆ సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

జడ్చర్ల, అక్టోబర్ 8 : జడ్చర్ల మున్సిపాలిటీలోని బూరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిస్మిల్లాబేగం(80) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే రూ.5వేల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఆ డబ్బులను బూరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశ్ మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయనవెంట పీఏసీసీఎస్ చైర్మన్ మల్లేశ్, సత్యనారాయణగౌడ్, చెన్నకేశవులుయాదవ్, బాలయ్య, కరుణాకర్ ఉన్నారు.

## ప్రభుత్వ ఫలాలను అందరూ పొందాలి

- ముడా డైరెక్టర్ సాయిలు

భూత్పూర్, అక్టోబర్ 8 : ప్రభుత్వ ఫలాలను అందరు పొందాలని ముడా డైరెక్టర్ సాయిలు అన్నారు. ఆదివారం పట్టణంలోని అమిస్తాపూర్‌లో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సీఎం కేసీఆర్ అన్ని మతాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. పేదలు పండుగలను సంతోషంతో జరుపుకోవాలని చీరలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపా రు. కార్యక్రమంలో కమిషనర్ నూరుల్ నజీబ్, కౌన్సిలర్ రామకృష్ణ, కోఆప్షన్ అజీజ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బాలస్వామి, నాయకులు పాల్గొన్నారు.



అమిస్తాపూర్‌లో మాట్లాడుతున్న ముడా డైరెక్టర్ సాయిలు